
కొత్తపేటలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతున్న ఆర్డీవో ముక్కంటి


మామిడికుదురులో జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న ఎంపీపీ వనజకుమారి


అయినవిల్లి మండలం ముక్తేశ్వరం సెంటర్‌లో జాతీయ జెండాలతో విద్యార్థులు


ఆత్రేయపురంలో రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహిస్తున్న ఎంపీడీవో నాతి బుజ్జి


ఆలమూరులో గాంధీజీ, అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పిస్తున్న ఎంపీపీ తోరాటి

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

- ఘనంగా గణతంత్ర దినోత్సవం
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు

మలికిపురం: భారతదేశ ఐక్యతకు చిహ్నంగా గణతంత్ర వేడుకలు నిలుస్తాయని రాజోలు ఎమ్మెల్యే రాపాక వర ప్రసాదరావు అన్నారు. మలికిపురంలో ఎంపీడీఓ కార్యాలయం వద్ద శుక్రవారం జరిగిన రిపబ్లిక్ డే వేడుకలకలె ఆయన పాల్గొని జాతీయ జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో భారత దేశ స్వాతంత్ర్య పోరాటం ప్రత్యేకమైనదన్నారు. భారత దేశ ప్రజలలో స్వాతంత్ర స్ఫూర్తిని రగిలించిన ఆనాటి జాతీయ నేతల పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని నేటితరం ప్రజలు, ముఖ్యంగా యువత చక్కని ఆలోచనలతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే రాపాక అన్నారు. అనంతరం దేశనాయకుల చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ బల్ల ప్రసన్నకుమారి, ఎంపీపీ మేడిచర్ల వెంకట సత్యవాణి, సర్పంచ్ గెడ్డం రాజ్యలక్ష్మి, ఎంపీడీఓ ముత్యం వీరాస్వామినాయుడు, తహసీల్దార్ వీవీనరసింహారావు, మేడిచర్ల రాము పలువురు అధికారులు పాల్గొన్నారు. మలికిపురం ఎంవీఎన్ జేఎస్ అండ్ ఆర్వీఆర్ డిగ్రీ కళాశాల, పోలీస్‌స్టేషన్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. గ్రామాల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల వద్ద మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఆయా కార్యాలయాల వద్ద ఆయా విభాగాల ప్రముఖులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

రాజ్యాంగ స్ఫూర్తితో జాతి సమైక్యతను చాటుదాం

కొత్తపేట: అంబేడ్కర్ మేధా సంపత్తితో రూపొందిన భారతదేశ రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందని, ఆ రాజ్యాంగ స్ఫూర్తితో జాతీయ సమైక్యతను చాటుదామని ఆర్డీవో ఎం.ముక్కంటి పిలుపునిచ్చారు. శుక్రవారం భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయం వద్ద మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు ఆర్డీవో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ స్థానిక పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయం వద్ద డీఎస్పీ కేవీ రమణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండలంలోని అవిడి, వానపల్లి పీహెచ్‌సీల వద్ద ఎంపీపీ, పీహెచ్‌సీల అభివృద్ధి కమిటీ చైర్మన్ మార్గన గంగాధరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక మండల కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో ఎంపీడీఓ ఈ.మహేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గ్రామ పంచాయతీల వద్ద, ప్రభుత్వ పాఠశాలల గ్రామ సచివాలయాలు, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల వద్ద వద్ద సర్పంచ్‌లు, సెక్రటరీలు, పీఎంసీ చైర్మన్లు, హెచ్‌ఎంలు ఇతర మండల కార్యాలయాలు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.


మలికిపురం ఎంపీడీఓ కార్యాలయం వద్ద జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే రాపాక

మామిడికుదురులో..

మామిడికుదురు: 75వ గణతంత్ర వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మామిడికుదురు ఎంపీపీ కార్యాలయం వద్ద ఎంపీపీ కుసుమ వనజ కుమారి జాతీయ జెండాను ఎగురవేశారు. నగరం పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై పి.సురేష్, మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ రియాజ్ హుస్సేన్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. లూటుకుర్రులో మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు అడబాల తాతకాపు, అప్పనపల్లిలో కంకిపాటి సూర్యారావు, ఆదిలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు మదర్‌థెరిసా, అబ్దుల్ కలామ్, స్వామి వివేకానంద, మహాత్మాగాంధీ, అంబేడ్కర్, పూలే తదితరుల విగ్రహాలకు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కంకిపాటి వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీటీసీ నయినాల సీతామహాలక్ష్మి, ఎంపీడీఓ కె.వెంకటేశ్వరరావు, ఎంఈఓలు లక్ష్మీనారాయణ, మోకా వెంకన్నబాబు, స్థానికులు పాల్గొన్నారు.

సఖినేటిపల్లిలో..

సఖినేటిపల్లి: స్థానిక పంచాయతీ వద్ద శుక్రవారం రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి సర్పంచ్ గొల్లమందల చిట్టిబాబు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పంచాయతీ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, లూథరన్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ నల్లి ప్రేమానందం పాల్గొన్నారు.

అయినవిల్లిలో..

అయినవిల్లి: మండల పరిషత్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఎంపీపీ మట్టపర్తి నాగవిజయలక్ష్మి అధ్యక్షతన ఎంపీడీఓ తాడి శ్రీ వెంకటాచార్య జెండా ఎగురవేసి కార్యక్రమం జరిపారు. అలాగే పలు ప్రభుత్వ పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవాన్ని జరిపారు. మండల వైస్ ఎంపీపీ బయ్యా చినబాబు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు మట్టపర్తి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. పలు ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, అయినవిల్లి పోలీస్‌స్టేషన్ వద్ద జాతీయ జెండాను వేగురవేసి గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరిపారు.

రాజోలులో..

రాజోలు: గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజోలు కోర్టు కాంప్లెక్స్‌లో సీనియర్ సివిల్ జడ్జి ప్రమీలారాణి జాతీయ జెండా ఆవిష్కరించారు. అలాగే బార్ అసోసియేషన్ కార్యాలయం వద్ద అధ్యక్షుడు కోట సుధాకర్ జాతీయ జెండా ఎగురవేశారు. ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ జడ్జి ప్రమీలారాణి పాల్గొన్నారు. రాజోలు తహసీల్దారు కార్యాలయం వద్ద బీఎం ముక్తేశ్వరరావు, సర్కిల్ కార్యాలయంలో సీఐ గోవిందరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఆత్రేయపురంలో..

ఆత్రేయపురం: స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో నాతిబుజ్జి, ఎంపీపీ కుండ అన్నపూర్ణ ఆధ్వర్యంలో ఎంఈఓ వరప్రసాద్ తదితరులతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ అనిల్‌కుమార్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై కిరణ్‌కుమార్ జెండాను ఎగురవేశారు. పలువురు మాట్లాడుతూ ఆనాడు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలాల కారణంగా ప్రజలకు స్వేచ్ఛ లభించిందన్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లను పంచారు. అలాగే


వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల వద్ద జెండాలను ఎగురవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాలబాలికలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు [illegible]. అలాగే మండలంలోని [illegible] పంచాయతీల వద్ద జెండా వందనం నిర్వహించారు.

ఆలమూరులో..

ఆలమూరు: గణతంత్ర [illegible] నిర్వహించారు. అన్ని ప్రభుత్వ, [illegible] కార్యాలయాలు, పాఠశాలల వద్ద ప్రజా [illegible], ఉద్యోగులు మువ్వన్నెల పతాకాన్ని [illegible] గౌరవ వందనం చేశారు. ఆలమూరు [illegible] కార్యాలయంలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జెడ్పీటీసీ తోరాటి సీతామహాలక్ష్మి, వైస్ ఎంపీపీ

రాజోలు బార్ అసోసియేషన్ వద్ద జాతీయ జెండా ఎగురవేస్తున్న అధ్యక్షుడు సుధాకర్


వాసంశెట్టి దుర్గాభవాని తదితరులు గణతంత్ర వేడుకలు నిర్వహించారు. అలాగే పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల వద్ద జెండాను ఎగురవేశారు.

రావులపాలెంలో..

రావులపాలెం: గణతంత్ర దిన వేడుకలను శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ [illegible] పంచాయతీ వద్ద [illegible] మునిరెడ్డిలు పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ [illegible] రాజేంద్ర[illegible], కార్యదర్శి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రావులపాలెం పంచాయతీ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి

అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోను, అరటి మార్కెట్ యార్డు వద్ద, ఆర్టీసీ డిపో, పోలీస్‌స్టేషన్ తదితర ప్రాంతాల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ఉత్తమ సేవలకు ప్రతిభా అవార్డులు


మంత్రి విశ్వరూప్, ఎంపీ అనురాధ, కలెక్టర్ హిమాన్షుశుక్లా, జేసీ నూపుర్‌అజయ్ నుంచి ఉత్తమ సేవా ప్రశంసాపత్రాలు అందుకుంటున్న ఆర్డీవో ముక్కంటి, ఆర్ఐ ఇబ్రహీం, ఏసీ సత్యనారాయణ, ఎస్‌బీ హెడ్ చందాని, దండు సూరిబాబురాజు, ఎంపీడీఓ నాతి బుజ్జి, గుమ్మిలేరు సర్పంచ్ రాంబాబు

సఖినేటిపల్లి/అంబాజీపేట/రావులపాలెం/కొత్తపేట/ఆత్రేయపురం/ఆలమూరు: విధి నిర్వహణలో ఉత్తమ సేవలకు గాను సఖినేటిపల్లి మండలానికి చెందిన అంతర్వేది లక్ష్మీనృసింహుని దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ, మండల ఏవో పీవీ నరసింహారావు, మండల మహిళా సమాఖ్య ఏపీఎం కె.విజయ్ అవార్డులు అందుకున్నారు. అంబాజీపేటకు చెందిన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్(ఆర్ఐ) ఎం.ఇబ్రహీమ్‌కు రిపబ్లిక్ డే సందర్భంగా శుక్రవారం ఉత్తమ సేవా పురస్కారం లభించింది. రావులపాలెం పోలీస్ స్టేషన్ ఎస్‌బీహెడ్‌గా పనిచేస్తున్న చందానికి అలాగే వెదిరేశ్వరం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిన దండు సూరిబాబురాజులకు ఉత్తమ సేవా అవార్డులు అందుకున్నారు. జిల్లా కేంద్రం అమలాపురంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో కొత్తపేట ఆర్డీవో ఎం.ముక్కంటి, స్థానిక డీఎస్పీ కేవీ రమణ, ఆర్‌డీఓ కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఏఓ వి.మాధురి, జూనియర్ అసిస్టెంట్ కె.వెంకటస్వామి, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ దడాల శశికుమార్, ఉపాధి పథకం అవిడి ఫీల్డ్ అసిస్టెంట్ చిటూకటరి వెంకటేష్ (రాజు)లు ఉత్తమ సేవా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. వారిని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి తదితరులు అభినందించారు. ఆత్రేయపురం మండలాన్ని అభివృద్ధిలో ముందంజలో నిలిపినందుకు గానూ అధికారులు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఎంపీడీఓ నాతిబుజ్జి, పంచాయతీరాజ్ ఏఈ వీరభద్రరావులు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఆలమూరు మండలంలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న అధికారులకు, గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబుకు ఉత్తమ అవార్డులు లభించాయి. ట్రాన్స్‌కో ఎస్ఈ వై.విజయానంద్, డీఈ డి.శ్రీధర్‌వర్మ, ఇన్‌చార్జి ఏఈ వై.లక్ష్మి చేతుల మీదుగా చింతలూరు లైన్‌మన్ పిల్లి శ్రీనివాస్‌లు ఉత్తమ సేవా పురస్కారాలను అందుకున్నారు.

దాతల సహకారం అభినందనీయం

రాజోలు: ప్రభుత్వ విద్యాలయాలకు దాతల సహకారం అభినందనీయమని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. శుక్రవారం రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దాతల సహకారంతో నిర్మించిన పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే రాపాక ప్రారంభించారు. న్యాయవాది స్వర్గీయ పొన్నాడ హనుమంతరావు జ్ఞాపకార్థం ఆయన కుటుంబీకులు నిర్మాణం చేసిన స్వాగత ద్వారాన్ని ప్రారంభించారు. అలాగే నిరుపయోగంగా ఉన్న కళాశాల గ్రంథాలయాన్ని పారిశ్రామిక వేత్త కంచర్ల సోమశేఖర్ గుప్తా ఆర్థిక సాయంతో నవీకరణ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థులు ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులకు దీటుగా ఉత్తమ మార్కులు సాధిస్తున్నారన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సాయిబాబు ఆధ్వర్యంలో అధ్యాపకుల బృందం ఎమ్మెల్యే రాపాకను ఘనంగా సత్కరించారు. జెడ్పీటీసీ మట్టా శైలజ, సర్పంచ్ రేవు జ్యోతి, నాయకులు దార్ల పెదబాబు, మట్టా ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

విజయాన్ని సీఎంకు కానుకగా ఇద్దాం

మామిడికుదురు: పి.గన్నవరం నియోజకవర్గంలో విజయం సాధించి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇద్దామంటూ జెడ్పీ చైర్మన్, పి.గన్నవరం ఇన్‌చార్జ్ విప్పర్తి వేణుగోపాలరావు పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. పెదపట్నంలంకలో శుక్రవారం పార్టీ మండల కార్యకర్తల సమావేశం మండల శాఖ అధ్యక్షుడు కొమ్ముల రాము అధ్యక్షతన జరిగింది. తాను ఎవరికీ పోటీగా వెళ్లలేదని, సీఎం జగన్ తనను పిలిచి ఇన్‌చార్జ్‌గా అవకాశం కల్పించారన్నారు. పార్టీలో కష్టపడి పని చేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందనేందుకు తానే నిదర్శనమన్నారు. ప్రజలకు సేవకుడిగా పని చేస్తానని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని వేణుగోపాలరావు పేర్కొన్నారు. సమావేశం అనంతరం దుర్గమ్మ సెంటర్‌లో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు జక్కంపూడి తాతాజీ, కుసుమ శ్రీధర్, తోరం సూర్య భాస్కర్, నెల్లి దుర్గాప్రసాద్, ముల్లేటి త్రిమూర్తులు, సజ్జాద్ హుస్సేన్, జోగి రామకృష్ణ, విప్పర్తి నాగేశ్వరరావు, తేతల మోహనరెడ్డి, తులా గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ వేణుగోపాలరావు

రోడ్డు భద్రతా అంశాలపై అవగాహన ఉండాలి

రావులపాలెం: వాహన చోదకులు, ప్రజలు రోడ్డు భద్రతా అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని ఎంవీఐ ఓలేటి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఎంవీఐ కార్యాలయం వద్ద శుక్రవారం మ్యాక్సీ క్యాబ్, ట్రక్ డ్రైవర్లకు రహదారి భద్రత అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ లేకుండా వాహనం నడపటం తదితర అంశాలపై జరిగే ప్రమాదాలను వివరించారు. అలాగే రోడ్డు ప్రమాదల నివారణ పాటించాల్సిన జాగ్రత్తలను, నిబంధనలను వివరించారు.డ్రైవింగ్ చేసే సమయంలో డ్రైవర్లకు ఉండాల్సిన మానసిక ఆరోగ్యాన్ని, శారీరక ఆరోగ్యాన్ని ఏ విధంగా కలిగి ఉండాలో వివరించారు. కార్యక్రమంలో ఏఎంవీఐ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.


అవగాహన సదస్సులో మాట్లాడున్న ఎంవీఐ శ్రీనివాస్

సంపూర్ణ పారిశుధ్య చర్యలు పాటించాలి

ఆలమూరు: గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ పారిశుధ్యం నెలకొల్పేందు వీలుగా ప్రతి శుక్రవారాన్ని పొడివారం (డ్రైడే)గా పాటించి సంపూర్ణ పారిశుధ్యం నెలకొల్పాలని చొప్పెల్ల, పెదపళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారులు డి.సువర్చలాదేవి, పి.భవానీశంకర్ కోరారు. ఫ్రైడే సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఆరోగ్య, ఆశ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఇంట్లో నిల్వ నీరు ఉండకుండా తీసుకోవలసిన చర్యలను వివరించారు. రుబ్బు రోళ్లు, కొబ్బరి చిప్పలు, ఖాళీ సీసాలు, వ్యర్థాలను ఇంట్లో ఉండకుండా చూడాలని మహిళలకు సూచించారు. దీనివల్ల క్రిమికీటకాలు దరి చేరవని, తద్వారా అంటు వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉండదన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించి మెరుగైన ఆరోగ్యకర సమాజాన్ని నెలకొల్పాలని ప్రజలను కోరారు. వివిధ గ్రామాల్లో ఆరోగ్య, ఆశ సిబ్బంది ఫ్రైడేను వివరిస్తూ భారీ ర్యాలీలు నిర్వహించారు. సీహెచ్‌ఓ పి.రాధాకృష్ణ, ఎంపీహెచ్‌ఈఓ కె.జ్యోతి కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్లు ఏవీవీ రాజా, బి.సూర్యనారాయణ, సూపర్‌వైజర్లు ఎం.శ్రీనివాసరావు, పి.శివప్రసాద్, పి.ఉమ, ఆర్.బాలమణి తదితరులు వైద్యసేవలను పర్యవేక్షించారు.


సూర్యారావుపేటలో డ్రైడే నిర్వహిస్తున్న వైద్యారోగ్య సిబ్బంది

శివాలయం పేరు మార్పుపై ఆమరణ దీక్ష

ఆలమూరు: జొన్నాడలో వేంచేసిన ఉమా మల్లేశ్వర స్వామి శివాలయంలో అమ్మవారి పేరు మార్పును నిరసిస్తూ ఆ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు ద్విభాష్యం శ్రీనివాసు శుక్రవారం అమరణ దీక్ష చేపట్టారు. శివాలయంలో ఉమా అమ్మవారిగా మంత్రోచ్ఛారణ చేయాల్సిన పూజారులు పార్వతిగా సంబోదిస్తూ ఆలయ నిర్మాణదాతలు, భక్తులను తీవ్రంగా అవమాన పరుస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. ఇప్పటికే పలుమార్లు ఉన్నతాధికారులకు నివేదించినా, నిరసన దీక్షను చేపట్టినా అధికారులు పట్టించుకోకపోవడంతో విసుగు చెంది ఆమరణ దీక్ష చేపట్టానన్నారు. శాస్త్రానికి విరుద్ధంగా అమ్మవారి పేరును మార్చడం వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయన్నారు. ఆలయ నిర్మాణదాతలు, వారసుల అభీష్టం మేరకు ఉమా మల్లేశ్వరస్వామి ఆలయంగానే మంత్రోచ్ఛారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

హామీలను జీవోలుగా విడుదల చేయాలి

పి.గన్నవరం: సమ్మె సందర్భంగా అంగన్‌వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను జీవోల రూపంలో విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణవేణి డిమాండ్ చేశారు. పి.గన్నవరం జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం విజయోత్సవ సభ జరిగింది.

క్లుప్తంగా

ఏలూరు సభను విజయవంతం చేద్దాం


కత్తిమండలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు

మలికిపురం: ఫిబ్రవరి 1వ తేదీన సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏలూరులో జరిగిన ఐదు జిల్లాల స్థాయి వైఎస్సార్ సీపీ సభకు భారీగా హాజరై విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే రాపాక వర ప్రసాదరావు పేర్కొన్నారు. మండలంలోని కత్తిమండలో శుక్రవారం జరిగిన సన్నాహక సభలో ఎమ్మెల్యే పాల్గొని సిద్ధం పేరుతో పోస్టర్ ఆవిష్కరించారు. సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు సూచించారు. వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా సీఎం జగన్ అడుగులు వేస్తున్న నేపథ్యంలో ప్రతి కార్యకర్త కూడా కష్టపడి పని చేయాలని సూచించారు. సమావేశంలో జెడ్పీటీసీలు బల్ల ప్రసన్నకుమారి, దొండపాటి అన్నపూర్ణ, మట్టా శైలజ, పార్టీ నాయకులు కేఎస్ఎన్ రాజు, పాటి శివ కుమార్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కొత్తపేట: మండలంలోని బిళ్లకుర్రు విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల నిమిత్తం వానపల్లి, బిళ్లకుర్రు గ్రామాలకు శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 5 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఆ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం.రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

కాపునాడు మండల అధ్యక్షుడిగా గణపతి

అంబాజీపేట: మండల కాపునాడు అధ్యక్షుడిగా కె.పెదపూడికి చెందిన యర్రా గణపతిని నియమించారు. రాష్ట్ర కాపునాడు వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బిరెడ్డి సురేష్ ద్వారా శుక్రవారం ఉత్తర్వులు అందుకున్నారు. కాపుల అభ్యున్నతి, సంక్షేమం కోసం నిర్విరామంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా గణపతి పేర్కొన్నారు. పలువురు గణపతిని సన్మానించారు. కార్యక్రమంలో చిక్కం ఏసు, అబ్బిరెడ్డి మూర్తి, రాయపురెడ్డి శ్రీనివాసరావు, రాము, సాయిబాబా, బుర్రా శ్రీనివాసరావు, చోడిశెట్టి సూరిబాబు, యర్రా ఈశ్వరరావు పాల్గొన్నారు.

చిరంజీవి అభిమానుల వేడుక


పి.గన్నవరం సెంటర్లో కేక్ కట్ చేస్తున్న చిరంజీవి అభిమానులు

పి.గన్నవరం: మెగాస్టార్ చిరంజీవికి ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ పి.గన్నవరం మూడు రోడ్ల కూడలిలో అతడి అభిమానులు శుక్రవారం వేడుకలు నిర్వహించారు. చిరు సేవా సమితి అధ్యక్షుడు కందాల చంటి ఆధ్వర్యంలో చిరంజీవి యువత ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా నేతలు శిరిగినీడి వెంకటేశ్వరరావు, మద్దా చంటిబాబు, రాజోలు తాలూకా చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు గుండాబత్తుల తాతాజీ, జాలెం శ్రీనివాసరాజు, మట్టపర్తి రామకృష్ణ, ఆదిమూలం సూరయ్యకాపు పాల్గొన్నారు.

ఎన్‌వైకేఎస్ జిల్లా అడ్వైజరీ మెంబర్‌గా మాధవ్



మలికిపురం: మండలంలోని తూర్పుపాలెం గ్రామానికి చెందిన అడబాల శ్రీమాధవ్ సత్యప్రసాద్ నెహ్రూ యువ కేంద్ర సంఘ్(ఎన్‌వైకేఎస్) జిల్లా అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు ఢిల్లీ నుంచి కేంద్ర క్రీడా శాఖ మంత్రి అనురాగ్‌ఠాకూర్ ద్వారా నియామక ఉత్తర్వులు అందాయని శ్రీమాధవ సత్యప్రసాద్ శుక్రవారం తెలిపారు. ఈ మధ్యనే స్టార్టప్ ఇండియాలో గుర్తింపు పొందిన యంగ్ ఎంటర్ ప్రెన్యూర్‌గా తనను గుర్తించి ఈ బాధ్యతను ఇచ్చిన కేంద్రమంత్రి అనురాగ్‌ఠాకూర్, నితేష్‌కుమార్‌మిశ్రా, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు, రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరిలకు మాధవ్ ధన్యవాదాలు తెలిపారు.

పోరాటంతోనే డిమాండ్ల సాధన

మామిడికుదురు: డిమాండ్ల పరిష్కారం కోసం 42 రోజుల సుదీర్ఘ పోరాటం చేశామని, ఈ పోరాటం ద్వారానే డిమాండ్ల పరిష్కరించుకున్నామని అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల యూనియన్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణవేణి పేర్కొన్నారు. మామిడికుదురు అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. తమ పోరాటానికి ప్రజలు, పలు సంఘాలు అండగా నిలిచాయన్నారు. ప్రభుత్వం ఎంతగా బయటపెట్టినా పోరాటం ఆపలేదని యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎస్.వరలక్ష్మి పేర్కొన్నారు. సమావేశంలో మండల శాఖ అధ్యక్షురాలు ఎస్.అన్నపూర్ణ, మండల సంఘం ప్రతినిధులు కేవీ లక్ష్మి, డీబీ సరోజిని, జి.సూర్యకాంతం పాల్గొన్నారు.